

దుద్దెడలో శివపార్వతుల కల్యాణ తంతు నిర్వహిస్తున్న వేదపండితులు

కల్యాణం.. కమనీయం

- కనుల పండువగా శివపార్వతుల కల్యాణం
- ముగిసిన శంభూదేవుడి వార్షిక బ్రహ్మోత్సవాలు

కొండపాక, ఫిబ్రవరి 7: మండలంలోని దుద్దెడ గ్రామంలోని స్వయంభూ శంభూదేవుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణ కర్తలుగా బంది కీర్తి-మాదవరెడ్డి, కూర సునీత-శ్రీనివాస దంపతులు వ్యవహరించారు. శివపార్వతుల కల్యాణోత్సవానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వేదపండితుల వైదిక నిర్వహణలో శివపార్వతుల కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహాఅన్నదానం నిర్వహించారు. రాత్రి రథోత్సవంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. శివపార్వతుల కల్యాణానికి జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, ఎంపీటీసీ బాలాజీ హాజరయ్యారు.

శివపార్వతుల కల్యాణానికి హాజరైన జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

జాతరను వైభవంగా నిర్వహించాలి

పుల్లూరు బండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని రూ.3.50 కోట్లతో అభివృద్ధి చేశాం

ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ వంశపరంపార్య అర్చకులు

- భవిష్యత్‌లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- 9 నుంచి పుల్లూరుబండ లక్ష్మీనరసింహస్వామి జాతర

సిద్దిపేట, ఫిబ్రవరి 7: ఈనెల 9 నుంచి 11 వరకు జరిగే సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు బండ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నిర్వాహకులకు సూచించారు. ఆలయ వంశ పారంపర్య అర్చకులు, గ్రామ నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో హరీశ్‌రావును కలిసి పుల్లూరు బండ జాతరకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. బండపై ఉన్న గుండాల్లో స్నానాలు చేసే భక్తులకు ప్రమాదం జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. బండపైకి వాహనాలు వెళ్లేందుకు రూ.35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. మరో రూ.35 లక్షలతో ఆలయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. రూ.10 లక్షలతో ఆలయం చుట్టూ షెడ్ నిర్మించామని, బండపై మంచినీటి సమస్యను శాశ్వత పరిష్కారం కోసం రూ.80 లక్షలతో లక్షా 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును నిర్మించామని తెలిపారు. రూ.50 లక్షలతో బండపై కళ్యాణ మండపం, రూ.20 లక్షలతో సుడా పార్కు నిర్మించామని చెప్పారు. రూ.10 లక్షలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామని, పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద రూ.15 లక్షలతో ఆలయ కమాన్ నిర్మించామని వివరించారు. భవిష్యత్‌లో నిధులు కేటాయించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆహ్వాన పత్రిక అందజేసినవారిలో ఆలయ వంశపారంపర్య అర్చకులు రంగాచార్య, పొడిచేటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ నరేశ్‌గౌడ్, ఎంపీటీసీ లతావెంకట్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు మల్లేశం, వినయ్, పురోహితుడు సుబ్రహ్మణ్యం ఉన్నారు.

హరీశ్‌రావును సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు సన్మానం

చేర్యాల, ఫిబ్రవరి 7 : జనగామ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం, మద్దూరు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు(చిన్నా)ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం పరామర్శించారు. వెంకటేశ్వర్‌రావు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను హరీశ్‌రావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న పాలమాకుల పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి సోదరుడు వెంకట్‌రెడ్డిని ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 7: మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు వంగపల్లి రాజమ్మ (83) అనారోగ్యం తో బాధపడుతూ సిద్దిపేటలోని సర్కారు దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. బైరాన్‌పల్లిలో రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రాజమ్మ ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాజమ్మ అంత్యక్రియలను స్వగ్రామంలో నిర్వహించారు. ఆమెకు కుమారుడు, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. రాజమ్మ మృతిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

'మల్లన్న' ఆలయ ఏఈవోగా శ్రీనివాస్

ఏఈవో శ్రీనివాస్

చేర్యాల, ఫిబ్రవరి 7 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ఏఈవోగా బుద్ధి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించిన వైరాగ్యం అంజయ్యను దేవాదాయశాఖ అధికారులు కొండగట్టుకు బదిలీ చేశారు. కొండగట్టులో పనిచేస్తున్న శ్రీనివాస్‌ను కొమురవెల్లికి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, ఫిబ్రవరి 7: వాహనదారులు పెండింగ్‌లో ఉన్న చలాన్లు చెల్లించేందుకు ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఏసీపీ రమేశ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15 వరకు పెండింగ్ చలాన్లు చెల్లించే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రతి వాహనదారుడు పెండింగ్ చలాన్లు చెల్లించాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఈనెల 15 తరువాత పెండింగ్‌లో ఉన్న చలాన్లు వందశాతం కట్టాల్సి ఉంటుందన్నారు.

అడ్మిషన్ల గడువు పొడిగింపు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 7: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల అడ్మిషన్ గడువును ఈనెల 16 వరకు పొడిగించినట్లు కళాశాల రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ సొసైటీ, పాలిటెక్నిక్, ఐటీఐ, పీజీ ప్రథమ సంవత్సరంలో చేరేవారు, డిగ్రీ తత్సమాన కోర్సుల్లో పాసైన వారు అర్హులని చెప్పారు. అడ్మిషన్ల కోసం అభ్యర్థులు టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవా, ఇంటర్నెట్ కేంద్రాల్లో www.brougline.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 7382929615 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్

ములుగు, ఫిబ్రవరి 7: రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని వంటిమామిడి డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలకు అతితక్కువ వడ్డీకి అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ

చేర్యాల, ఫిబ్రవరి 7: జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు రూపొందించిన నూతన క్యాలెండర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గజ్వేల్/మర్కూక్, ఫిబ్రవరి 7: గజ్వేల్ మండల పరిధిలోని బూరుగుపల్లికి చెందిన జనగామ నర్సింహులు అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి.. మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. మర్కూక్ మండలంలోని వర్ధరాజ్‌రాజ్‌పూర్‌కి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొడుగు ఆంజనేయులు(34) మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతదేహాన్ని... ప్రతాప్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కష్టపడేవారికి తప్పకుండా గుర్తింపు

వర్గల్, ఫిబ్రవరి 7: కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని దండుపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త టెంకంపేట నర్సింహులు ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందారు. ఆయనకు పార్టీ సభ్యత్వం ఉన్నందున కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీని కలిసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 7: సిద్దిపేట కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డి బుధవారం సీపీ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు.

పథకాల అమలు తీరుపై ఆరా

బెజ్జంకి, ఫిబ్రవరి 7 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును కేంద్ర సెక్షన్ అధికారుల బృందం పరిశీలించింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందం సభ్యులకు అధికారులు వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, వన నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాన్ని వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో బృందం సభ్యులు సమీర్‌కుమార్, అశోక్‌కుమార్, రాహుల్‌కుమార్ సింహా, మేరి నీలమా మింజ్, సునీత కుంబహరి, ప్రతిభా టిప్పా, ఎంపీపీ నిర్మల, తహసీల్దార్ శ్యామ్, ఎంపీడీవో రాము, అధికారులు పాల్గొన్నారు.

అధికారుల బృందం పర్యటన

మర్కూక్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో కేంద్ర అధికారుల బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా పల్లెప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం, రైతు వేదికతోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వారు పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చర్చించారు. వారి వెంట మండల ప్రత్యేకాధికారి కౌసల్యాదేవి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు

- పలు గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటన

హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి 7: మండలంలోని నాగారం, మహ్మదాపూర్ గ్రామాల్లో బుధవారం జరిగిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, రికార్డులు, నర్సరీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం పారిశుధ్య నిర్వహణ గురించి గ్రామస్తులతో మాట్లాడారు. మహ్మదాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గణితం పాఠాలు బోధించి.. భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులు తడి, పొడి చెత్త వేరుగా చేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలన్నారు. చెత్తతో తయారు చేసే కంపోస్ట్ ఎరువును మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో జరిగే వివాహాది శుభకార్యాలకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మానస, డీపీవో దేవకీదేవి, ఎంపీడీవో రాఘవేందర్‌రెడ్డి, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, మాజీ సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహ్మదాపూర్‌లో పర్యటిస్తున్న గరిమా అగర్వాల్

వసంత పంచమి వేడుకలకు ఆహ్వానం

జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

వర్గల్, ఫిబ్రవరి 7: సిద్దిపేటలో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ, సిద్దిపేట సీపీ అనురాధను బుధవారం వర్గల్ సరస్వతీమాత ఆలయ కమిటీ సభ్యులు కలిశారు. ఈనెల 14న వర్గల్ విద్యాధరిక్షేత్రంలో జరిగే వసంత పంచమి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ వారు ఆహ్వాన పత్రికను అందజేశారు.

అహంకారంతో మైనంపల్లి దండయాత్ర

- ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, ఫిబ్రవరి 7: ప్రజల విశ్వాసం పొందని మైనంపల్లి హనుమంతరావు పైసలున్నాయనే అహంకారంతో గుండాయిజాన్ని అడ్డుపెట్టుకొని సిద్దిపేటపైకి దండయాత్రకు వచ్చాడని గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్వేశాన్ని నింపుకొని దండయాత్ర చేస్తే ఎవరూ సహించరని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో సమైక్యవాదాన్ని సమర్థించి ఉద్యమకారుల మీద దాడులు చేసిన చరిత్రను సిద్దిపేట జిల్లా ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. మైనంపల్లి చరిత్ర ఎంటో అందరికీ తెలుసని, పదవుల కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి మైనంపల్లి అని అన్నారు. గతంలో పదవి కోసం తనకంటే చిన్నవాడైన కేటీఆర్ కాళ్లు మొక్కిన మైనంపల్లి.. నేడు కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల మీద నోటికొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. అత్యంత ప్రజాధరణ కలిగి అనునిత్యం ప్రజలతో మమేకమై నీతి, నిజాయితీ, నిబద్ధతో పనిచేసే హరీశ్‌రావుతో దమ్ముంటే ప్రజా సేవ, అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. తెలంగాణ మొత్తం అభిమానించే హరీశ్‌రావుపై మరోసారి అవాకులు, చవాకులు పేలితే ఊరుకోమన్నారు.

గంజాయి స్వాధీనం

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 7: ధూళిమిట్ట మండల కేంద్రంలోని జగ్గన్నకుంట సమీపంలో గంజాయిని విక్రయిస్తున్న ఓ మైనర్ బాలుడితోపాటు ఇద్దరిని అరెస్ట్ చేసి 15 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల సీఐ శ్రీను తెలిపారు. బుధవారం మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై షేక్ యూనూస్, ఏఎస్సై విజయ్‌కుమార్‌తో కలిసి సీఐ విలేకరులతో మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం మేరకు జగ్గన్నకుంట వద్ద అదే గ్రామానికి చెందిన చిలుక ఉదయ్‌కుమార్, బోయిని భానుతోపాటు మైనర్ బాలుడు గంజాయి అమ్మేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 15 గ్రాముల గంజాయి, గంజాయిని తాగేందుకు ఉపయోగించే పేపర్లు, ఇతర వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, స్కూటినీ స్వాధీనం చేసుకున్నారు. ఉదయ్‌కుమార్, భానుతోపాటు మైనర్ బాలుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి పట్టుకున్న ఎస్సై షేక్‌యూనూస్‌తో పాటు పోలీసులను సీఐ అభినందించారు.

గజ్వేల్ బస్టాండ్ నిర్మాణ పనుల పరిశీలన

గజ్వేల్, ఫిబ్రవరి 7 : గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో నవంబర్ 2023 వరకు రూ.90 లక్షల లాభాలతో ఉందని, అందుకు కృషి చేసిన సిబ్బందిని ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ అభినందించారు. బుధవారం గజ్వేల్‌లో నూతనంగా నిర్మించిన బస్టాండ్, నిర్మాణంలో ఉన్న బస్‌వే, ప్రజ్ఞాపూర్‌లో నిర్మిస్తున్న బస్టాండ్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం డిపోలో రికార్డులను పరిశీలించి సూపర్‌వైజర్, సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట డీఎం సురేఖ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

రాయపోల్, ఫిబ్రవరి 7: దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ వ్యక్తికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ కార్యదర్శి యాజమాన్య ధృవపత్రాన్ని జారీ చేశారని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎల్పీవో పూర్తి స్థాయిలో విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక అందజేయడంతో యాదగిరిని విధుల నుంచి సస్పెండ్ చేశారు. దౌల్తాబాద్ ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా సతీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎంపీడీవో రాజేశ్‌కుమార్ పేర్కొన్నారు.

సీఈఐఆర్‌పై ఒకరోజు శిక్షణ

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 7: సీఈఐఆర్ అప్లికేషన్ అనేది మొబైల్ ఫోన్ పోయినప్పుడు దాన్ని పట్టుకోవడానికి ఉపయోగపడుతున్నదని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ మల్లారెడ్డి తెలిపారు. బుధవారం సిద్దిపేట కమిషనరేట్‌లో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) గురించి కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ రైటర్, రిసెప్షన్, టెక్ టీమ్, క్రైమ్ వర్టికల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. లేదా చోరీకి గురైనా కేంద్రం ప్రవేశపెట్టిన ఈ అప్లికేషన్‌తో వెతికి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 7 : నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని మెడికల్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్, ఎంపీపీ బాలేశ్‌గౌడ్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో పట్టాభిరామారావు, డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు.

బేసిల్ ఫౌండేషన్‌తో మున్సిపల్ ఒప్పందం

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 7 : పట్టణంలోని పొడి చెత్తను తీసుకువెళ్లేందుకు బేసిల్ ఫౌండేషన్ తెలంగాణతో మున్సిపల్‌శాఖ ఒప్పందం కుదుర్చుకున్నట్లు కమిషనర్ ఎంఆర్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని అన్నివార్డుల్లో మున్సిపల్ వాహనాల ద్వారా సేకరించిన పొడి చెత్తను డీఆర్‌సీ కేంద్రంలో డంప్ చేస్తామన్నారు. డంప్‌యార్డుకు తీసుకొచ్చిన పొడి చెత్తను బేసిల్ ఫౌండేషన్ ఏజెన్సీ తీసుకెళ్లే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని పొడి చెత్తను ఈ ఏజెన్సీ ఐదేండ్లపాటు తీసుకువెళ్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతుందన్నారు.

విద్యార్థులకు లైబ్రరీల ద్వారా విద్య

ప్రధానోపాధ్యాయులకు లైబ్రరీ పుస్తకాలు అందజేస్తున్న రాజు

గజ్వేల్ అర్బన్, ఫిబ్రవరి 7 : సమాజ సేవలో భాగంగా విద్యార్థులకు లైబ్రరీల ద్వారా విద్యనందిస్తున్నట్లు టీవై రాజు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ టి.రాజు తెలిపారు. బుధవారం గజ్వేల్‌లోని టీవైఆర్ గ్రంథాలయం, విజ్ఞాన కేంద్రంలో బూర్గుపల్లి, అహ్మదీపూర్, చేబర్తి, మజీద్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలకు దాదాపు రూ.2 లక్షల విలువైన లైబ్రరీ పుస్తకాలు, బీరువాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేటి సమాజంలో పేద విద్యార్థులు చదువును మధ్యలో ఆపేస్తున్నారని, వారికి తమ సంస్థ ద్వారా సహాయం అందజేస్తామన్నారు. యువతను పుస్తక పఠనం వైపు నడిపించడానికి గజ్వేల్‌లో ప్రత్యేకంగా లైబ్రరీని ఏర్పాటు చేశామన్నారు. వంద పాఠశాలల్లో లైబ్రరీలను ఏర్పాటు చేయాలన్న తమ సంకల్పంలో ఇప్పటి వరకు 16 పాఠశాలలకు పుస్తకాలు అందించి లైబ్రరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం'

హోటల్‌లో నిర్వాహకులకు సూచిస్తున్న డీఎల్పీవో వేదవతి

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 7: 'ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం' అని మండల ప్రత్యేకాధికారిణి డీఎల్పీవో వేదవతి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం జగదేవ్‌పూర్‌తో పాటు దౌలాపూర్ గ్రామంలో ఆమె పర్యటించిన పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వేదవతి మాట్లాడుతూ హోటల్స్‌లో ప్లాస్టిక్ గ్లాసులు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్లాస్టిక్ వాడకుండా ప్రతి షాపు ముందు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు సమాఖ్య సంఘాల సభ్యులు, యువత ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఆమె వెంట ఎంపీటీసీ కవితాశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, సీవో మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు పరామర్శ

చేర్యాల, ఫిబ్రవరి 7: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆకునూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు అనుముల నర్సిరెడ్డిని బుధవారం మాజీ ఎంపీపీ, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పాల బాలరాజు, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య తదితరులు ఉన్నారు.

ప్రత్యేక తరగ